పత్రికా ప్రకటన

# నేత్ర వైద్యులపై కోవిడ్-19 ప్రభావం అత్యధికం

*ఆల్ ఇండియా ఆఫ్థల్మలాజికల్ సొసైటీ మరియు జార్జ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్ ఇండియా సహకారంతో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ నిర్వహించిన ఒక ఆన్‌లైన్ అధ్యయన ఫలితాలు*

**హైదరాబాద్, మే 19, 2020:** లాక్ డౌన్ సమయంలో భారతదేశంలో ట్రాయినీలు మరియు ప్రాక్టీసు చేస్తున్న నేత్ర వైద్యులపై కోవిడ్-19 సంక్షోభ ప్రభావాన్ని అంచనా వేయడానికి ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్‌విపిఇఐ) ఆల్ ఇండియా ఆఫ్థల్మలాజికల్ సొసైటీ (ఎఐఓఎస్) మరియు జార్జ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్ ఇండియా సహకారంతో నిర్వహించిన ఒక ఆన్‌లైన్ అధ్యయనాన్ని నిర్వహించారు. రోగి కళ్ళు మరియు ముఖానికి సన్నిహితంగా ఉండటంవలన వారికి వ్యాధి సోకే అధిక ప్రమాదం ఉండటంతో నేత్ర వైద్యులలో గణనీయమైన శాతం మానసికంగా ప్రభావితమయ్యారని అధ్యయన ఫలితాలు నిరూపిస్తున్నాయి.

కోవిడ్-19 వ్యాప్తి ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల ప్రజలు శారీరకంగా మరియు మానసికంగాకూడా ప్రభావితమయ్యారు. ఒత్తిడి, ఆందోళన, నిస్పృహ, నిద్రలేమి, నిరాకరణ, ఆగ్రహం మరియు భయంవంటి మానసిక ప్రభావాలకు అది కారణం అవుతున్నది. మానసిక చిక్కులను జీవనోపాధి మరియు జీవన స్థితులపై వ్యాధి ప్రత్యక్షలేదా పరోక్ష ప్రభావాలకు ఆపాదించవచ్చు. లక్షణాలేవీ లేకుండా వ్యాధి సంక్రమణ భయాన్ని మరియు ఆందోళనను కలిగిస్తుంది. అదనంగా, వ్యక్తిగత రక్షణ పరికరాలు (పిపిఈ) లేకపోవడం మరియు సామాజిక వివక్షత ఆరోగ్య సంరక్షణా నిపుణులలో ఒత్తిడిని మరియు ఆందోళనను పెంచుతుంది.

అంటువ్యాధుల సమయంలో ఆరోగ్య సంరక్షకులను కళంకిత పరచడం మామూలు. ముఖ్యంగా ఒక మోస్తరు/తీవ్ర నిస్పృహ ఉన్నవారికి మరియు/లేదా ఆత్మహత్య/స్వీయహాని ఆలోచనలున్నవారికి మనస్తత్వవేత్తలు మరియు మానసిక వైద్యులద్వారా వ్యక్తిగత మానసిక ఆరోగ్య సంరక్షణ ఆవశ్యకత ఉన్నది. కోవిడ్-19 సంరక్షణలో ముందు శ్రేణిలో లేని మరియు ప్రభావితమవడానికి తక్కువ ప్రమాదం ఉన్న ఆరోగ్య సిబ్బందికూడా బహుళ కారకాలవలన మానసిక ఆరోగ్య పరిణామాలతో బాధపడుతున్నారని ఈ అధ్యయనం చూపుతున్నది.

**ఎపిడెమియాలజిస్ట్ మరియు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ గ్రామీణ నేత్ర సంరక్షణా సేవల డైరెక్టర్ డా రోహిత్ సి ఖన్నా** మాట్లాడుతూ "కోవిడ్-19 ఇన్ఫెక్షన్ నిర్వహణలో ముందుశ్రేణిలో ఉన్నవారికే కాకుండా అందరు ఆరోగ్య సంరక్షణా సిబ్బంది మానసిక ఆరోగ్యానికి మద్దతును ఇవ్వవలసిన అవసరాన్ని జాతీయ మరియు రాష్ట్ర ఆఫ్థల్మాలజీ సొసైటీలు, ఆరోగ్య నిర్వాహకులు, మరియు ప్రభుత్వం తెలుసుకోవాలి," అన్నారు.

25 నుంచి 82 సంవత్సరాల మధ్య వయసున్న 2,355 మంది నేత్ర వైద్యులు మరియు శిక్షణలో ఉన్న నేత్ర వైద్యులు సర్వేను పూర్తి చేసారు. యువ నేత్ర వైద్యులలో నిస్పృహ గణనీయంగా అధికంగా ఉన్నది. ప్రాక్టీస్ చెయ్యని నేత్ర వైద్యులలో, మరియు తమ శిక్షణ లేదా వృత్తిపర పెరుగుదలపట్ల విశేషంగా ఆందోళన

చెందుతున్నవారిలో మరియు జీవన వ్యయాన్ని భరించడంలో కష్టం ఉన్నవారిలోకూడా అది అధికంగా ఉన్నది.

సమగ్రంగా, 765 (32.6%) మందికి కొంతమేర నిస్పృహ ఉన్నదని ఫలితాలు సూచించాయి; స్వల్పం: 504 (21.4%), ఒకమోస్తరు: 163 (6.9%) మరియు తీవ్రం: 101 (4.3%). గత రెండు వారాలలో సగంకన్నా ఎక్కువ సమయంలో డెభ్భై ఐదు (3.2%) మంది నేత్ర వైద్యులకు ఆత్మహత్య/స్వీయ-హాని ఆలోచనలు వచ్చాయి. ఇది భారతదేశంలో సాధారణ ప్రజలలో రిపోర్టు చేయబడిన 10% సాధారణ మానసిక రుగ్మతల ప్రాబల్యంకన్నా చాలా ఎక్కువ. అత్యధిక స్థాయి నిస్పృహ నేత్ర వైద్యులలో సాధారణ అనిశ్చితి వాతావరణంవలన కావచ్చు. ఇది శిక్షణలో పరిమితులు మరియు ఉద్యోగ భద్రత; ఇన్ఫెక్ట్ అయిన వ్యక్తులలో ఒక భాగంలో కోవిడ్-19 తీవ్రమైన లక్షణాలను కలిగించగలదనే భయం; జ్ఞానం మరియు వ్యక్తిగత రక్షణా ఉపకరణాల అందుబాటులో పరిమితులు; ఆసుపత్రులలో సముచిత సంరక్షణ లేకపోవడం; మరియు ఎవరికైనా వ్యాధి సోకితే వెంటిలేటర్లు మరియు ఐసీయూలో పడకల కొరతవంటి కారణాలవలన ప్రేరితం కావచ్చు. ఇది వృద్ధులు మరియు రోగులతోసహా ఇంట్లోని కుటుంబ సభ్యులకు ఇన్ఫెక్షన్ తీసుకువెళ్తున్నామనే భయంనుంచికూడా రావచ్చు. చివరిగా, చాలా కంటి ఆసుపత్రులలో రోగుల సంఖ్య గణనీయంగా తగ్గవచ్చని, తద్వారా తమ ఆర్థిక స్థిరత్వం మరియు శిక్షణ నాణ్యత ప్రభావితం కావచ్చు కాబట్టి, వృత్తిపై మధ్య వ్యవధిలో మొత్తం పరిస్థితికి సమస్యలు ఉంటాయి.

గత రెండువారాలలో నిస్పృహ తీవ్రతను అంచనా వేసేందుకు ఉపయోగించే ఒక స్వీయ-రిపోర్టు కొలత పేషెంట్ హెల్త్ క్వెశ్చనాయిర్-9 (పిహెచ్క్యూ-9) ఉపయోగించి సర్వే చేయబడింది. నేత్ర వైద్యుల మానసిక ఆరోగ్య స్థితిని అర్థం చేసుకునేందుకు సర్వే రూపొందించబడింది. వీలయితే విధానాలకు మరియు కార్యక్రమాలకు రూపకల్పన చేసి, ప్రయోజనకరమైన పరిష్కారాలను ఇవ్వగలగడానికి డేటాను ఉపయోగిస్తారు. ప్రాథమికంగా పరిశోధనను **డా రోహిత్ సి ఖన్నా, డా సంతోష్ జి హొనావార్, ఆశాలత మెట్ల, అమ్రితేందు భట్టాచార్య, మరియు డా పల్లబ్ కె మౌలిక్** నిర్వహించారు.

## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) 1987 సంవత్సరంలో హైదరాబాద్ లో ఒక లాభాపేక్షలేని, ప్రభుత్వేతర, సామాజిక దృక్పథమున్న సమగ్ర నేత్ర సంరక్షణా సంస్థగా స్థాపించబడింది. ఎల్విపిఇఐ రెండు ట్రస్టుల ద్వారా నిర్వహించబడుతున్నది – ది హైదరాబాద్ ఐ ఇన్స్టిట్యూట్ మరియు ది హైదరాబాద్ ఐ రిసెర్చి ఫౌండేషన్. సంస్థ అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం మరియు విజన్ 2020: ది రైట్ టు సైట్ కార్యక్రమానికి ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐకి పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి.

ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఆవరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్లో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రం; భుబనేశ్వర్, విశాఖపట్నం మరియు విజయవాడలలో 3 తృతీయశ్రేణి కేంద్రాలు; 20 ద్వితీయశ్రేణి కేంద్రాలు; మరియు 184 దృష్టి కేంద్రాలున్నాయి.

**మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి:**
డా శ్రీదేవి యడవల్లి

కన్సల్టెంట్ – కమ్యూనికేషన్స్ అండ్ కార్పొరేట్ రిలేషన్స్
ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ
ఫోన్: +91 040 23547254, +91 040 30612444; Mobile: +91 9849171895
ఈమెయిల్:: ysreedevi@lvpei.org వెబ్-సైట్: www.lvpei.org